**పరిమితమైన తల్లీ కొడుకు సంబంధంనుంచి విశ్వమాతగా యెదిగిన ఓ తల్లి మనసు!**

**"యశోదా! ఎన్నిసార్లిలా దిష్టి తీస్తావు నీ గారాల కూనకి? ఇప్పుడెవరి దిష్టి తగిలిందని. మరీ పిచ్చిదానిలా ఏమిటిది?'' భర్తమాటకు యశోద ఉలిక్కిపడింది.**

"ఇందాక బాబుని చూడటానికి ఇద్దరు ముగ్గురు వచ్చి వెళ్ళారండి. ఎవరి దిష్టి తగులుతుందో ఏమో! పిల్లాడికి నలత చేస్తుంది."

"ఎందుకు నీకంత అపేక్ష? మరీ గాఢమైన మమతలు ఎందుకు పెంచుకుంటావు? ఏ విషయంలోనైనా అంత ఆరాటం, అపేక్ష తగవు సుమా!"

"బావుందండీ! ఏదో పరాయివాళ్ళని గురించి మాట్లాడినట్లు మాట్లాడతారేం? వీడు.... వీడు.... నా బిడ్డ-నా కన్న బిడ్డ" ఆ మాటను ఒత్తి పలుకుతూ పసివాడిని గుండెల్లో దాచుకుంది.

ఆ క్షణాన్న ఆనందరావు సంతృప్తిగా నిట్టూర్చాడు. యశోద చేతులోపండంటిపసివాడు ఉండాలని తమ ఇద్దరికలలుపండగా, అనురాగ దీపంగా ఒక చిన్నారి కావాలన్న ఎన్నేళ్ళ కోరికో ఇప్పుడు తీరింది! మరు క్షణం ఆ ఊహలన్నీ గాలికి చెదిరే మేఘాల్లా చెదిరిపోయాయి. తరువాత అతని మనసులో సుడులు తిరిగే ఆలోచనలు ముఖంలో ప్రసన్నతనూ, సంతృప్తినీ మాయం చేశాయి.

"చూడు యశోదా! ఎందుకలా బాధపడతావు? నిజానికి నీ అంతటి అదృష్టవంతులు ఎవరు?" ఏవేవో తీయని మాటలతో ఊరడించ ప్రయత్నించేవాడు.

"లేదండీ! నేను పాపాత్మురాలిని. ఏ జన్మలో ఏ పుణ్యం చేసుకున్నా నాకు ఈ తపన ఉండేది కాదు. నేను కాయని చెట్టును, పూయని తీగని."

అలా వాపోయే భార్యను ఎలా ఓదార్చాలో అతనికి తోచేదికాదు. "చూడు యశోదా! నీకు బిడ్డలు లేరని కలవరపడుతున్నావే! తల్లి ఆలనా, పాలనకు నోచని పసిబిడ్డలుంటారనే ఆలోచన ఎప్పుడైనా నీకు వచ్చిందా?" అనేవాడు. అనడమే కాదు అనాధ బిడ్డల ఆశ్రమాలకు భార్యను తీసుకువెళ్ళి "వాళ్ళందరకూ నీవు తల్లివైతే ఎలా ఉంటుంది? నీ జీవితం ధన్యమైపోదూ, ఒక్క పరమాత్మునికి తల్లి అయిన ఆ యశోద కన్న పరమాత్మునికి ప్రతిరూపాలైన ఇంతమంది పసివాళ్ళకు తల్లివైన నీ మాతృత్వం అమృతం వలె ఉంటుంది కదూ?" అంటూ ఆమె మనస్సును మళ్ళించడానికి ప్రయత్నించేవాడు.

సఫలీకృతుడు కాగలిగాడు. కొంత కాలానికి యశోదకు ఆ రకమైన జీవితం, ఎంతో తృప్తిని కలిగించింది.

తన భార్యలోని ఈ మార్పుకు ఆనందరావుకు సంతోషంగానే అనిపించినా, తన ఆదాయంలోని సగభాగాన్ని ఇలా ఖర్చు చేస్తున్నందుకు బాధ కలిగేది. అయినా ఆనందరావు ఆమెనేమీ అనలేకపోయాడు. యశోద ఆనందంకన్న తనకుమాత్రం ఏం కావాలి? ఆమె హృదయంలో అలముకున్న ఆవేదనంతా మాయమై యిప్పుడెంతో సంతోషం చోటుచేసుకుంది! అదే తనకు చాలు అనుకున్నాడు.

ఆ దంపతులు యిద్దరూ వూహించని విచిత్రం జరిగింది. కొంత కాలానికి నెల తప్పింది తల్లి దండ్రులు కాబోతున్న సంతోషం యిద్దరి మనస్సులలో నూ నిండినా యశోద ఆనందానికి మాత్రం అవధులు లేవు. పుట్టబోయే పాపనుగురించి యెన్నెన్నో వూహించుకొనేది. మెలకువలో నయినా, నిదురలో నయినా తను కనబోయే బిడను గురించే వూహలూ, కలలు. ఒక్కొక్కప్పుడు ఆమె మానసిక స్థితి ఆనందరావుకు అంతుపట్టేది కాదు. "ఎందుకింత ఆరాటం ఆమెలో! ఇంత మురిసిపోతోంది!" ఎందుకని? ఒకవేళ బిడ్డకు ఏదైనా ప్రమాదం జరిగితే యశోదకూడా దక్కకుండా పోతుందేమో! ఏమో ఏమిటి అలా జరుగుతుందా?" ఈ ఊహ అతని మనస్సును తాకినప్పుడు కంపించిపోయేవాడు.

"భగవంతుడా! అలా ఎన్నటికీ జరగనివ్వకు." అని కనిపించని భగవంతుని ప్రార్థించేవాడు.

యశోద వంటింటి పని ముగించి మంచం మీగ పడుకుంది. కళ్ళు మూసుకుంటే ఇదివరకు లాలించి, పెంచిన ఎంతోమంది పసిపాపలు కన్పిస్తున్నారు. ముగ్గ రాగాలతో, బోసి నవ్వులతో "అమ్మా!" అని వాళ్ళంతా పిలుస్తున్నారు.




# ఓయశోద కథ



## సత్యవాడ సోదరీమణులు

తనెంత మూర్ఖంగా ప్రవర్తిస్తోంది! ఎంత స్వార్థపరురాలు అయిపోతూంది! తనకే నంటూ ఓ నలుసు పుండేసరికి ఆ చిన్నారు లందరిని మనస్సులోంచి కూడా దూరం చేసేయాలని ప్రయత్నిస్తోంది. తనిన్నాళ్ల వాళ్ళపైన చూపిన ప్రేమానురాగాలు స్వచ్ఛమైనవి కావా? కేవలం తన మనశ్శాంతి కోసం వాళ్ళని ఉపయోగించుకుందా? తన మనస్సులో ఇంత సంకుచితత్వం ఎప్పుడు చోటు చేసుకుంది? తనను తాను ప్రశ్నించుకుంది. ఈ బిడ్డ కూడా వాళ్ళందరితో సమానంకాదా? ఒక్కక్షణం ఆమె హృదయం మబ్బులు విడిన నిర్మలాకాశంలా స్వచ్ఛంగా మారిపోయింది. మరుక్షణంలో "నేనూ-నా బిడ్డ"



## వాన్ గో చెవి

ప్రియురాలిమీది ప్రేమకొద్దీ
లోకం మీది జాలి కొద్దీ
వాన్ గో తన చెవి కోసేసుకుని
ఆకాశాని కతికించాడు.

అప్పట్నించీ అది
కాస్త రక్తాన్నీ
కాస్త కన్నీళ్ళనీ
కాస్త యెండనీ
కాస్త నీడనీ
కాస్తోనే వుంది.

గుండె బాటలు తెరుచుకున్న వాసవార్
వనంలో
గుర్రపు బగ్గిల పగ్గాలు
వాన్ గో చెవినించే
వెలువడతాయి ప్రతి మధ్యాహ్నం.

వెలుగునీడల స్వరాల్ని
పీలికలుగా చింపి,
అతికించి మళ్ళీ చింపి
శ్రుతిశుద్ధంగా పారే
ఆమ్స్టర్‌డమ్ కాలవల
వలయాల సారంగాలు
వాన్ గో చెవిలో వేననని
ఎంతమందికి తెలుసు ?

చీకటి గదిలో కూచుని
కూకటి వేర్లని తవ్వుతున్నాడీ
క్రూరుడు.
ఎప్పుడూ గోడకి ఒక వేపే
ఎండ కాస్తుందేం ?
రెండు వేపులా కాయించాలను
కున్నాడు.
వాన్ గో రెండో చెవి కత్తిరించి
నింగి కీ వేపు వేలాడతీయాలి.
చెంగున లేచి
వాన్ గో మ్యూజియానికి పరిగెత్తాడు.
చాకు విప్పి
చెవి కత్తిరించే లోగా
మ్యూజియం కీపర్లు
ముసిరి పట్టేసుకున్నా రతణ్ణి.

అందుకని గోడ కో వేపే
ఎండ కాస్తుంది.

— ఇస్మాయిల్

అన్న పాశం వాళ్ళందరిని తన మనస్సు లోంచి తొలగద్రోసింది. తనిలా ఆలోచించి నందుకే తన బిడ్డకు ఏమౌతుందో అని బెదిరిపోయింది. మరునాడు మరో రక్షరేఖ తెప్పించి కొడుకు చేతికి కట్టింది.

భార్య ఆపేక్ష చూస్తుంటె ఆనందరావుకి అయోమయంగా ఉంది. గతం అతని మనసులో కదలాడింది. నిజంగా "తను కన్న బిడ్డే!" అని ఎంత ప్రేమ చూపిస్తోంది యశోద. "నిజం తెలిస్తే" గత స్మృతులతో అతని గుండె బరువెక్కిపోయింది. వేకీ నాకగు ఇద్దరి దగ్గరకు వచ్చి చెప్పిన మాటలు ప్రతిధ్వనించాయి. "సారీ! ఆనందరావుగారు. మీకు మగబిడ్డ కలిగాడు కాని పుట్టినప్పుడే ప్రాణం లేదు" అంది తనతో. ప్రక్కనే నిలుచున్న వసుదేవయ్యను చూస్తూ "చూడు! నీకు మగబిడ్డ కలిగాడు. తల్లీ, బిడ్డా కులాసాగా ఉన్నారు." డాక్టరు మళ్ళీ లోపలికి వెళ్ళిపోయి తన పనిలో లీనమైపోయింది.

ఆనందరావుకు లోకమంతా శూన్యంగా తోచింది. తనెంత దురదృషవంతుడు? ఎందుకిలా జరిగింది? యశోద బ్రతకగలదా? ఈ బాధ తట్టుకొని మామూలు మనిషి కాగలదా? ఒక్క క్షణం క్రితం తను; వసుదేవయ్యా ఒకే స్థితిలో ఉన్నారు. కాని విధి అతనికి గెలుపిచ్చి తనకు ఓటమి మిగిల్చింది.

అదృష్టం లేనప్పుడు ఎన్ని ఉండి ఏం ప్రయోజనం? టీనీళ్ళు త్రాగి, చుట్టముక్క కాల్చుకోవడానికి తన దగ్గర పైసలు లేవని ఎంతో దైన్యంగా అడుగుతున్నాడు వసుదేవయ్య. "అదెంత పని" అంటూ ఓ రూపాయి అతనికిచ్చాడు. భార్య, బిడ్డల ఆరోగ్యం కోసం తను వెయ్యి రూపాయలు తీసుకొని వచ్చాడు. వసుదేవయ్య అదృష దేవతను తీసుకొని వచ్చాడు. అతను అదృష్టవంతుడు. ఇలా ఆలోచిస్తున్న ఆనందరావుకి మెరుపులాంటి వూహ-అంతే! తన దగ్గరవున్న వెయ్యి రూపాయలు వసుదేవయ్యకు యెరచూపించాడు. అతను కాస్సేపు తటపటాయించి చివరకు భార్యను వొప్పించి ఆనందరావుతో చేయి కలిపాడు. ఆనందరావు మనసులో ఆరాటం యెగిరిపోయింది. కన్న తండ్రికాక పోయినా బిడ్డకు కొన్నతండ్రి కాగలిగాడు.


యశోద కన్నతల్లి నన్న భ్రమలోనే వుంది. నిజానికి ఈ జగత్తు అంతా భ్రమతోనే నిండి వుందేమో! ఈ భ్రమలన్నింటికి అతీతులయిన యతీశ్వరులు యెంత అదృష్టవంతులు. అతని మనస్సులో వింత అనుభూతి అలముకుంది. ఒక్కసారి ఆ క్షణాన బిడ్డతో యశోదను చూడాలనిపించింది. ఆమె పడుకున్న గదిలోకివెళ్ళాడు. పిల్లాడ్ని గుండెల్లో దాచుకొని ఎవరైనా దోచుకుపోతారన్నట్టు రెండు చేతులతో నిదురలోకూడా అతి గాఢంగా పెనవేసుకుంది. ఎంత మోహం? "తనది" అనే సరికి ఎంత అపేక్ష గలుగుతుంది? అనుకున్నాడు.

అలా ఆలోచిస్తూ నిలబడిపోయిన ఆనందరావు తలుపుతట్టిన శబ్దం విని వెళ్ళి తలుపుతీశాడు. ఎదురుగా వసుదేవయ్య!

"ఎందుకొచ్చావు నువ్వు?" కంపించిపోతూ అడిగాడు.

"బాబయ్యా! మీ కాళ్ళకు మ్రొక్కుతాను."అతని కాళ్ళమీద సాష్టాంగపడ్డాడు.

"బావుందయ్యా! లే! లోపల అమ్మగారు నిదురపోతున్నారు. నెమ్మదిగా మాట్లాడు" వసుదేవయ్య అదేం వినిపించుకోకనే బోరుమంటూ చెప్పడం మొదలు పెట్టాడు. "క్షమించండి నేను చేసిన తెలివి తక్కువ పనికి మా ఆడది తిట్టిపోస్తు




న్నది. ఎలాగో పొలం అమ్మివేసి వెయ్యి రూపాయలు జత పెట్టేసరికి ఇంతకాలం పట్టింది. నా బిడ్డడు నాకు బరువు కాదు బాబయ్యా. నా యెధవ తెలివితక్కువతనానికి నాకే సిగ్గుగా వుంది. నా బిడ్డను నాకు ఇప్పించండి. ఈ నెల రోజులూ మా ఆడది అన్నం కూడా సరిగ్గా తినడం లేదు. బిడ్డను ఎప్పుడు చూస్తానా అని కలవరపడిపోతోంది. పేదోళ్ళమైనా కన్న కడుపు బాబూ. తీపి ఎక్కడికి పోతుంది? ఎప్పుడూ వాడు మా కళ్ళల్లోనే మెదులుతున్నాడు. దయుంచండి బాబూ!" వెయ్యి రూపాయలు టేబిలు పైనుంచి ప్రాధేయపడ్డాడు.

వసుదేవయ్య ధోరణి ఆనందరావుకు భయం కలిగించింది. అతనికెలా అయినా నచ్చచెప్పి యశోదను దక్కించుకోవాలి. "చూడు వసుదేవయ్యా! నువ్వు ముందే బిడ్డ నివ్వక పోతే యశోద ఈపాటికి తేరుకొని ఉండేది. బిడ్డ నిచ్చి ఆమెలో లేనిపోని ఆశలను మొలకెత్తించావు. కన్నతల్లి నన్న మమతను పెంచావు. ఇప్పుడు ఒక్కసారి ఈ భయంకర నిజాన్ని ఎలా భరించగలదు? నేను నీకు నమస్కరిస్తాను. ఇంకా నువ్వు ఎంత డబ్బు అడిగినా ఇస్తాను."

"మాకు డబ్బు అక్కర లేదు– బాబయ్యా! మీ బాధలేమీ నాకు తెలియవు. చెప్పకండి. మా కన్నబిడ్డను మాకిప్పించండి"

ఆనందరావుకు పాతాళలోకంలోకి జారిపోతున్నట్లు అనిపించింది. అప్రయత్నంగా వెనక్కు తిరిగాడు.

ఎదురుగా చేతుల్లో పిల్లాడితో యశోద నిలబడి ఉంది. "ఇదుగో! వసుదేవయ్యా! మీ కన్నబిడ్డ. తీసుకువెళ్ళు తల్లికి ఇయ్యి. నా కళ్ళకి కమ్ముకున్న పొరలు విడిపోయాయి. "నేనూ", "నా" అన్న స్వార్థం నా మనస్సునుంచిపోవడంతో స్వచ్ఛంగా ఉంది. తీసుకువెళ్ళు" గంభీరంగా అంది.

వసుదేవయ్య మళ్ళీ తిరిగి చూడకుండా వెళ్ళిపోయాడు. "ఎంత పని చేశావు యశోదా?" శక్తినంతా కూడతీసుకొని అన్నాడు ఆనందరావు.

యశోద కళ్ళల్లో నీళ్ళు లేవు. ఆమె చూపుల్లో దైన్యంలేదు.

"ఇప్పుడు నేను పరిపూర్ణంగా మాతృమూర్తిని కాగలిగాను. నిన్న మొన్నటి వరకు నా కళ్ళల్లో కదలాడిన దీనమైన పిలలు యిప్పుడు మళ్ళీ నన్ను కోటి కంఠాలతో "అమ్మా! అమ్మా!" అని పిలుస్తున్నారు. ఒడిలో వొదిగిపోతామంటున్నారు. రండి మళ్ళీ మనం వాళ్ళందరికోసం ఆశ్రమానికి వెడదాం రండి." సుఖ దుఃఖాలకు అతీతమయిన మానసిక స్థితిలో వున్న యశోద భర్తకు తనే సర్దిచెప్పింది. "యశోదా!" అన్నాడు అతడు ఆమెను హృదయానికి హత్తుకుంటూ. ★



శంకరాభరణం
తారల ఫొటోలు
శ్రీ సోమయాజులు, మంజుభార్గవి, రాజ్యలక్ష్మిల ఫొటోలతో పాటు సినీ హీరోల జీవిత విశేష పుస్తకం ఇవన్నీ 5/- రూ. ఈ క్రింది అడ్రసుకు ఎం.ఓ. చేసినవారికి పంపబడును. డబ్బు కవరులో పెట్టి పంపకండి
వై. కె. మూర్తి,
దాసరివారి వీధి, విజయవాడ-2.

SUVARNA

కావలెను
పాక్షిక సమయంలో శక్తి సూటింగ్ షర్టింగ్ మరియు చీరల అమ్మకం అభివృద్ధి చేయుటకు జీతం లేదా కమీషన్‌గా నెలకు రు. 700/- సంపాదించుటకు ఏజెంట్లు కావలెను. ఉచిత సాహిత్యం మరియు శాంపిల్స్ కోసం దరఖాస్తు చేయండి.
SHAKTI TEXTILES AGENCY (AJ)
Post Box No-1138, Delhi-110006

దీర్ఘవ్యాధులకు ఉత్తమ వైద్యం!

దురభ్యాసములకులోనై దాంపత్యసౌఖ్యంపొందలేనివారు, హెర్నియా, చర్మవ్యాధులకు పోస్టు ద్వారావరిబీజము(బుడ్డ). మూత్రవ్యాధులు, ఇస్నోఫీలియా, దమ్ము ఉబ్బసమునకు ఆపరేషన్‌లేకుండ రండి.
డా॥ దేవర,
5/1, బ్రాడీపేట, గుంటూరు-2
బ్రాంచిలు: 26, నార్త్‌బోగ్‌రోడ్, మద్రాసు-17.
మార్వాడిగుడివద్ద, తెనాలి. ఫోన్ 551.

ఉచితం ఉచితం ఉచితం
తెల్ల మచ్చలు
ఏ రకం తెల్లమచ్చలైనాసరే వాని రంగు మరియు ఎర్రమచ్చలరంగు మాప్రఖ్యాత ఔషధం "డాగ్ వినాశక్" వాడిన యెడల మూడు దినములలో మారును. అటుపైన మామూలు చర్మంవలె నుండిపోవును. ప్రచారం కొరకు ఒక సీసా మందు ఉచితంగా పంపెదము. వెంటనే వ్రాయండి
Address
Jeevan Kalyan (B.D-8)
(P. O) Katri sarai (Gaya)